# 'హరితహారం'లో అందరూ భాగస్వాములు కావాలి : మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, ఆగష్టు 18: చనిపోయిన వారికి గుర్తుగా ఒక మొక్కను నాటి.. వారిని స్మరించుకోవాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో 12వ గ్రాండ్ నర్సరీ మేళాను గురువారం ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి ప్రారంభించారు. ఈ నెల 22 వరకు నర్సరీ మేళా కొనసాగనుండగా.. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి 140 పైగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళాను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నగర వాసులకు ఇదో మంచి అవకాశమని, హోం గార్డెన్, టెర్రస్ గార్డెన్, వర్టికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఇదో మంచి వేదిక అన్నారు. నర్సరీలతో మేలు జాతి మొక్కలు, అంటుకట్టిన మొక్కలు అందుబాటులోకి వచ్చాయన్నారు. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి వచ్చే మొక్కలు నర్సరీల్లో అందుబాటులో ఉన్నాయి. సీఎం కేసీఆర్ ఆలోచనతో తెలంగాణకు హరితహారంలో భాగంగా రాష్ట్రంలోని మొత్తం 12,751 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాల పేరిట నర్సరీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అడవులను పునరుజ్జీవం చేశారని, ఈ నెల 21న భారత వజ్రోత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమం చేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారని, అందరూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నానన్నారు.

# ట్రాక్టర్ బోల్తా ..తప్పిన ప్రమాదం



వరంగల్, ఆగష్టు 18: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ములకలపల్లి కొరికిశాల గ్రామాల మధ్య గురువారం ట్రాక్టర్ బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పోతుగల్లు గ్రామానికి చెందిన రైతు పరమేష్ మొగుళ్లపల్లి మండల కేంద్రానికి ఏఈఓ ఆఫీస్ దగ్గర ఉన్న ఆయిల్ ఫామ్ నుండి మొక్కలను తేవడానికి వెళ్లి? ట్రాక్టర్ లో 500 మొక్కలు వేసుకొని తిరిగి గ్రామానికి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు ధ్వంసం కావడంతో ఈ ప్రమాదం జరిగిందని, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..

# వృత్తిపరమైన ఒత్తిడిని జయించేందుకు దోహదపడతాయి- జిల్లా కలెక్టర్



కామారెడ్డి, ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): వృత్తిపరమైన ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ఇంద్ర గాంధీ స్టేడియంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు క్రీడ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కలెక్టరేట్ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది ఉత్సవంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీలలో విజేతగా పోలీస్ జట్టు నిలిచింది. ద్వితీయ స్థానంలో కలెక్టరేట్ ఉద్యోగులు గెలుపొందారు. టాగ ఫర్లు జిల్లా కలెక్టర్ జట్టు ప్రథమ స్థానం దక్కించుకుంది. ద్వితీయ స్థానం ఎస్పీ జట్టు కైవసం చేసుకుంది. మహిళల విభాగం లో మున్సిపల్ చైర్మన్ జాహ్నవి జట్టు విజయం సాధించారు. ద్వితీయ స్థానంలో ఆర్డీవో వాణి జట్టు గెలిచింది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మునిసిపల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడ పోటీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, స్థానిక సంస్థల కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, టీఎన్జీవోఎస్ ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికారికంగా ములుగు జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు



ములుగు , ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించగా బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి లక్ష్మణ్ గారు అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ గారు భాగ్యలక్ష్మి మేడం గారు సబ్ రిజిస్టర్ రెండు జిల్లాల అధికారి తస్లీమా గారు గౌడ సంఘ ప్రతినిధులు ఎక్సైంజి సీఐ ఎస్పై గారు ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు కళాకారులు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొనగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సభలో మాట్లాడుతున్న సర్దార్ సర్వాయి పాపన్న వారసుడు గౌడ సంఘాల ఐక్యవేదిక నాయకులు బిసి నేత ముంజల భిక్షపతి గౌడ్

# అంగీకరించదగ్గ పూచీకత్తుల పరిమితిని పెంచడం కోసం ఇమర్జెన్సీ క్రెడిట్ లైన్ గేరంటీ స్కీమ్ తాలూకు మూల నిధిలో పెంపునకు ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 18: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఇమర్జెన్సీ క్రెడిట్ లైన్ గేరంటీ స్కీమ్ (ఇసిఎల్ జిఎస్) యొక్క పరిమితి లో 50,000 కోట్ల రూపాయల మేరకు పెంపుదల ను అనుమతించి దానిని ఇప్పుడు ఉన్నటువంటి 4.5 లక్షల కోట్ల రూపాయల నుంచి 5 లక్షల కోట్ల రూపాయలు గా చేయడానికి ఆమోదాన్ని తెలిపింది. ఈ అదనపు రాశి ని ప్రత్యేకించి ఆతిథ్యం మరియు దానితో సంబంధం గల రంగాల లోని వ్యాపార సంస్థల కోసం నిర్ధారించడమైంది. కోవిడ్-19 మహమ్మారి కారణం గా ఆతిథ్యం మరియు సంబంధిత వ్యాపార సంస్థల లో తలెత్తిన గంభీర అంతరాయాల ను దృష్టి లో పెట్టుకొని, ఈ పెంపుదల నిర్ణయాన్ని తీసుకోవలసి వచ్చింది.

అమలు తాలూకు ప్రణాళిక:

ఇసిఎల్ జిఎస్ అనేది నిరంతరం గా సాగేటటువంటి ఒక పథకం గా ఉంది. 2 మొత్తం 50,000 కోట్ల రూపాయల మేర ఈ అదనపు సొమ్ము ను ఆతిథ్య రంగం మరియు ఆ రంగం తో సంబంధం గల రంగాల కు చెందినటువంటి వ్యాపార సంస్థల పై వెచ్చించడం జరుగుతుంది. ఈ పథకం యొక్క చెల్లుబాటు అవధి అయినటువంటి 2023 వ సంవత్సరం లో మార్చి నెల 31వ తేదీ లోపలే ఈ డబ్బు ను ఖర్చు చేయడం జరుగుతుంది.

ప్రభావం:

ఇసిఎల్ జిఎస్ ఇంతకు ముందే అమలు లో ఉన్న ఒక పథకం. మరి ఆతిథ్యం, ఇంకా దానితో సంబంధం గల రంగాలలో కోవిడ్-19 మహమ్మారి కారణం గా తలెత్తిన అంతరాయాల వల్ల ప్రభుత్వం విశేషించి ఈ రంగాల తో ముడిపడివున్న వ్యాపార సంస్థల కోసం అంటూ 50,000 కోట్ల రూపాయల రాశి ని నిర్ధారించడం జరిగింది. ఈ పెంపుదల ద్వారా, రుణాల ను అందించే సంస్థలకు ఈ రంగాల లోని వ్యాపార సంస్థల కు తక్కువ ఖర్చు తో 50,000 కోట్ల రూపాయల వరకు అదనంగా రుణాల ను ఇచ్చే దిశ లో ప్రోత్సహించి ఈ వ్యాపార సంస్థలకు వాటి కార్యనిర్వహణ పరమైన బాధ్యతల ను నెరవేర్చుకోవడానికి, వాటి వ్యాపారాల ను కొనసాగించుకోవడానికి వీలు ను కల్పించడం తో వాటి కి ఊరట లభిస్తుందన్న ఆశ ఉంది.

ఇసిఎల్ జిఎస్ లో భాగం గా 2022వ సంవత్సరం ఆగస్టు 5వ తేదీ నాటికి ఇంచుమించు 3.67 లక్షల కోట్ల రూపాయల రుణాల ను మంజూరు చేయడమైంది.

పూర్వరంగం:

ఇప్పటికీ రూపు మాయని మహమ్మారి, మరీ ముఖ్యం గా ఆతిథ్య రంగంపై, తత్సంబంధిత రంగాల పై చాలా గంభీరమైన ప్రతికూల ప్రభావాన్ని ప్రసరింపచేసింది. ఇతర రంగాలు తిరిగి త్వరిత గతి న పుంజుకోగా, ఈ రంగాల కు మాత్రం దీర్ఘకాలం గా డిమాండు మందకొడి గా కొనసాగుతోంది. ఆతిథ్యం, సంబంధి రంగాలు తిరిగి నిలదొక్కుకోవాలి అంటే గనుక యోగ్యమైన జోక్యాల అవసరం ఎంతైనా ఉందన్న స్థితి ని ఈ పరిణామం సూచిస్తున్నది. అంతేకాక ఈ రంగాల కు ఇతర రంగాల తో ప్రత్యక్ష సంబంధాలు మరియు పరోక్ష సంబంధాలు ఉన్నందువల్లనూ, ఈ రంగాల లో అధిక ఉపాధి కి అవకాశాలు ఉన్నందువల్లనూ ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద మళ్ళీ పుంజుకోవాలి అంటే అందుకు ఈ రంగాలు బలోపేతం కావడం కూడా ఎంతో అవసరం. దీనిని గుర్తించి, 2022-23 కేంద్ర బడ్జెటు లో ఇసిఎల్ జిఎస్ యొక్క చెల్లుబాటు ను 2023వ సంవత్సరం మార్చి నెల చివరి వరకు పొడిగించాలి అని, మొత్తం 5 లక్షల కోట్ల రూపాయల ఇసిఎల్ జిఎస్ పూచీకత్తు రక్షణ ను ఇవ్వడం కోసం మరో 50,000 కోట్ల రూపాయల సాయాన్ని ఇవ్వాలని ప్రకటించడమైంది. అదనపు రాశి ని విశేషించి ఆతిథ్య రంగం, ఆ రంగం తో ముడిపడ్డ రంగాల లోని వ్యాపార సంస్థల కు కేటాయించడమైంది.

ప్రజల కు టీకామందు ను ఇప్పించే కార్యక్రమాన్ని ముమ్మర స్థాయి లో అమలు చేస్తుండడం, ఆంక్షల ను క్రమానుగతం గా తిరిగి వెనుకకు తీసుకోవడం, ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద మెరుగుపడుతూ ఉండడం అనేవి ఈ రంగాల లో సైతం డిమాండు క్రమేపీ వృద్ధి చెందేందుకు అనువైన స్థితిగతుల ను ఏర్పరచాయి. ఈ అదనపు పూచీకత్తు తాలూకు రక్షణ అనేది ఈ రంగాలు శీఘ్రం గా కోలుకోవడానికి కూడా సాయపడుతుందన్న అంచనాలు ఉన్నాయి.

# మూడు లక్షల రూపాయల వరకు స్వల్పకాలిక వ్యవసాయ రుణంపై 1.5 శాతం వార్షిక వడ్డీ రాయితీకి కేంద్ర మంత్రిమండలి ఆమోదం

న్యూఢిల్లీ, ఆగష్టు 18: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రిమండలి ఇవాళ సమావేశమైంది. ఈ సందర్భంగా- అన్ని ఆర్థిక సహాయ సంస్థల్లోనూ స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై 1.5 శాతం వార్షిక వడ్డీ రాయితీ పథకం పునరుద్ధరణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం (ప్రభుత్వ-ప్రైవేటు రంగ, స్వల్ప రుణ, ప్రాంతీయ గ్రామీణ, సహకార బ్యాంకులుసహా కంప్యూటరీకరించబడి, వాణిజ్య బ్యాంకుల అధీనంలోగల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు వగైరా) ఆర్థిక సహాయ సంస్థలకు 1.5 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుంది. ఈ మేరకు 2022-23 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో రూ.3 లక్షల వరకూ రైతులకు మంజూరు చేసిన స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రాయితీ లభిస్తుంది. ఈ పథకం కింద వడ్డీ రాయితీ పొడిగింపుతో బడ్జెట్‌పరంగా అదనపు మద్దతు అవసరం కావట్టి 2022-23 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాలకు రూ.34,856 కోట్ల మేర నిధులు కేటాయించబడతాయి.

ప్రయోజనాలు

వడ్డీ రాయితీ పెంపుతో వ్యవసాయ రంగంలో రుణ ప్రవాహ స్థిరత్వం ఏర్పడటమేగాక రుణాలిచ్చే సంస్థల ఆర్థిక సుస్థిరత, మనుగడకు భరోసా లభిస్తుంది. ముఖ్యంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రుణాల మంజూరుకు నిధుల లభ్యతపై హామీ ఉంటుంది. నిధుల వితరణలో వ్యయం పెరుగుదలను బ్యాంకులు తట్టుకోగలుగుతాయి. తద్వారా స్వల్పకాలిక వ్యవసాయ అవసరాల కోసం రైతులకు తగుమేర రుణాలు మంజూరుచేసే వీలుంటుంది. అంతేకాకుండా మరింత మంది రైతులు వ్యవసాయ రుణ ప్రయోజనం పొందగలుగుతారు. అదేవిధంగా పశు పోషణ-పాడి, కోళ్ల-చేపల పెంపకం వంటి కార్యకలాపాలు సహా స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు లభిస్తాయి కాబట్టి ఉపాధి అవకాశాల సృష్టికీ తోడ్పాటు ఉంటుంది. సకాలంలో తిరిగి చెల్లించే రైతులు 4 శాతం స్వల్ప వార్షిక వడ్డీతో వ్యవసాయ రుణాలను సద్వినియోగం చేసుకునే అవకాశం లరైతులకు తక్కువ శాతం వడ్డీతో చిక్కుల్లేని రుణ లభ్యతకు భరోసా ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ ప్రాథమ్యంగా ఉంది. ఇందులో భాగంగా రైతుల కోసం 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా వారు వ్యవసాయ ఉత్పత్తులు, సేవలను ఏ సమయంలోనైనా రుణం కింద కొనుగోలు చేసే సాధికారత వారికి లభిస్తుంది. అదేవిధంగా రైతులు బ్యాంకుకు కనీస శాతం వడ్డీ చెల్లించేలా భరోసా ఇవ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం వడ్డీ రాయితీ పథకాన్ని (ఐఎస్ఎస్) ప్రవేశపెట్టింది. ప్రస్తుతం రైతులకు తగ్గింపు వడ్డీతో స్వల్పకాలిక రుణాలివ్వడం కోసం దీనికి 'సవరించిన వడ్డీ రాయితీ పథకం' (ఎంఐఎస్ఎస్)గా పేరు మార్చి అమలు చేయాలని నిర్ణయించింది.

ఈ పథకం కింద వ్యవసాయంతోపాటు పశుపోషణ, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, చేపల పెంపకం వంటి ఇతర అనుబంధ కార్యకలాపాలు నిర్వహించే రైతులకూ 7 శాతం వడ్డీతో రూ.3లక్షల దాకా స్వల్పకాలిక వ్యవసాయ రుణం లభిస్తుంది. రుణాలను క్రమం తప్పకుండా, సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3 శాతం వడ్డీ రాయితీ (ప్రాంప్ట్ రీపేమెంట్ ఇన్సెంటివ్-పీఆర్ఐ) లభిస్తుంది. అందువల్ల ఒక రైతు సకాలంలో రుణం చెల్లిస్తే అతనికి 4 శాతానికే రుణం లభించినట్లు అవుతుంది. రైతులకు ఈ సదుపాయం కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకం అమలు చేసే ఆర్థిక సంస్థలకు వడ్డీ రాయితీని అందిస్తుంది. ఈ మద్దతు కింద కేంద్రం 100 శాతం నిధులు సమకూరుస్తుంది. బడ్జెట్ వ్యయం, లబ్ధిదారుల సంఖ్య పరంగా ఇది వ్యవసాయం-రైతు సంక్షేమ శాఖకు సంబంధించిన రెండో అతిపెద్ద పథకం అవుతుంది.

స్వయం సమృద్ధ భారతం కార్యక్రమం కింద ఇటీవల 2.5 కోట్ల కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ లక్ష్యానికి మించి 3.13 కోట్ల మంది రైతులకు కొత్త కార్డులు జారీ చేయబడ్డాయి. 'పీఎం-కిసాన్' పథకం కింద నమోదు చేసుకున్న రైతులకు సంతృప్త స్థాయిలో 'కెసిసి' జారీ కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టబడింది. ఈ దిశగా సంబంధిత ప్రక్రియ, పత్రాల సమర్పణ తదితరాలు సరళం చేయబడ్డాయి. మారుతున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా? ముఖ్యంగా ఆర్థిక సహాయ సంస్థలకు- ప్రత్యేకించి సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మంజూరు చేసే రుణాలపై వడ్డీ శాతాలతోపాటు వాటికి అందే ఆర్థిక సహాయంపై విధించే వడ్డీ రేట్ల పెరుగుదలను ప్రభుత్వం సమీక్షించి తాజా నిర్ణయం తీసుకుంది. దీనివల్ల వ్యవసాయ రంగంలో రైతులకు రుణ సాయం కోసం తగినంత రుణ ప్రవాహ లభ్యతకు భరోసా ఉంటుంది. దీంతోపాటు రుణ మంజూరు సంస్థల ఆర్థిక మనుగడకు హామీ లభిస్తుందని అంచనా.

ఈ సవాలును పరిష్కరించడంలో భాగంగా అన్ని ఆర్థిక సంస్థలకూ స్వల్పకాలిక వ్యవసాయ రుణాలపై 1.5 శాతం వార్షిక వడ్డీ రాయితీని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం ముందుచూపుతో నిర్ణయం తీసుకుంది.

# అమరావతి రైతుల మహా పాదయాత్రకు డేట్ ఫిక్స్



అమరావతి, ఆగష్టు 18: ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి ఏకైక రాజధానిగా కొనసాగించాలంటూ ఆ ప్రాంత రైతులు రెండోసారి మహా పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. అమరావతి పరిరక్షణ సమితి, రాజధాని ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఇవాళ మీడియా సమావేశాన్ని నిర్వహించి అమరావతి రైతు మహాపాదయాత్ర -2 ఆవశ్యకత, విధివిధానాలను వెల్లడించారు. పాదయాత్ర నమోదుకు సంబంధించ ప్రత్యేక యాప్‌ను ఈ సందర్భంగా నాయకులు ఆవిష్కరించారు.

సెప్టెంబర్ 12 నుంచి అమరావతి- అరసపల్లి వరకు మహాపాదయాత్రను నిర్వహిస్తున్నట్లు అమరావతి ఐకాస కన్వీనర్ శివారెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రకు సంబంధించి రెండు రోజుల్లో సమగ్ర నివేదిక డీజీపీకి అందజేస్తామని ప్రకటించారు. కోర్టు చెప్పినా తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.

రాజకీయ స్వలాభంతోనే రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. అమరావతిని ప్రభుత్వం ప్రకటిస్తే ఆందోళన విరమిస్తామని మరోనేత తిరుపతి రావు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కాంక్షించే అన్ని జిల్లాలు యాత్రలో పాల్గొనవచ్చని సూచించారు.

# రైలులో ప్రయాణించే పిల్లలకు టిక్కెట్ల బుకింగ్‌కి సంబంధించిన నిబంధనలలో ఎలాంటి మార్పు లేదు

## -ఐదేళ్ళలోపు పిల్లలకు టిక్కెట్ కొని ఒ బెర్త్‌ను బుక్ చేయడం ప్రయాణీకులకు ఐచ్ఛికం

న్యూఢిల్లీ, ఆగష్టు 18: రైలులో ప్రయాణించే పిల్లల టిక్కెట్ల బుకింగ్‌కి సంబంధించి భారతీయ రైల్వేలు నిబంధనలు మార్చినట్టు ఇటీవల కొన్ని వార్తా పత్రికలు పేర్కొన్నాయి. ఈ వార్తల ప్రకారం ఏడాది నుంచి నాలుగేళ్ళ వయసు వరకు ఉన్న పిల్లలకు కూడా రైలులో ప్రయాణించేందుకు టిక్కెట్లు కొనవలసి ఉంటుంది.

ఈ వార్తలు, మీడియా నివేదికలు తప్పు దోవపట్టించే విధంగా ఉన్నాయి. రైలులో ప్రయాణించే పిల్లల టిక్కెట్ల బుకింగ్‌కి సంబంధించి భారతీయ రైల్వేలు ఎటువంటి మార్పులను ప్రవేశపెట్టలేదని తెలియచేయడం జరుగుతోంది. ప్రయాణీకుల డిమాండ్‌పై 5 ఏళ్ళ వయసులోపు ఉన్నపిల్లలకు తల్లిదండ్రులు/ సంరక్షకులు కావాలనుకుంటే టిక్కెట్టు కొని, బెర్త్‌ను బుక్ చేసుకొనే ప్రత్యామ్నాయాన్ని ఇవ్వడం మాత్రమే జరిగింది. వారికి ప్రత్యేక బెర్తు అవసరం లేకపోతే, ఇంతకు ముందు లాగే పిల్లలకు ఉచితమే.ఐదేళ్ళ లోపు వయసు ఉన్న పిల్లలకు ప్రయాణం ఉచితమని రైల్వే మంత్రిత్వ శాఖ 06.03.2020న జారీ చేసిన సర్క్యులర్ పేర్కొంటోంది. అయితే, వారికి ప్రత్యేక సీటు (చైర్ కార్‌లో) లేదా బెర్తు ఇవ్వడం జరుగదు. ప్రత్యేక బెర్త్‌ను కోరకపోతే, వారు ఎటువంటి టిక్కెట్టును కొనవలసిన అవసరం లేదు. కానీ, ఐదేళ్ళ వయసులోపు పిల్లలకు బెర్తు / సీటు స్వచ్ఛందంగా కోరితే, అప్పుడు దానికి వయోజనులకు లాగే పూర్తి ఛార్జీ వసూలు చేయడం జరుగుతుంది.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు

## -బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న



మహబూబాబాద్, ఆగష్టు 18 (నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల కేంద్రంలో ప్రపంచ తొలి బహుజన విప్లవ వీరుడు బహుజన రాజ్యాధికార దిక్సూచి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372 వ జయంతి ఉత్సవాలు పెద్దవంగర మండల కేంద్రంలో జై గౌడ సేన అధ్యక్షులు దీకొండ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీకొండ శ్యామ్ మరియు జై గౌడ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సుధగాని యాకన్న గౌడ్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . వారు మాట్లాడుతూ 370 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యాధికారాన్ని తీసుకొచ్చి గోల్కొండ కోట పైన బహుజన జెండాను ఎగరవేసిన గొప్ప మహనీయుడు సర్దార్ పాపన్న గౌడ్ అని కొనియాడారు ఎంతో మంది రాజులు వలస వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తే సర్దార్ పాపన్న గౌడ్ మాత్రం స్వయంగా ఒక సంస్థను స్వతాగా ఏర్పాటు చేసుకొని స్వయం పరిపాలన సాగించిన మొట్టమొదటి తెలుగు తెలంగాణ వీరుడు పాపన్న అని కొనియాడారు. 12 మందితో మొదలైన ఈ గెరిల్లా ఉద్యమం 18 లక్షలకు చేరుకొని ఆనాటి ఔరంగజేబ్ మొఘల్ సామ్రాజ్యాన్ని కుప్పకూల్చిన బహుజన నాయకుడు సర్దార్ పాపన్న అని అన్నారు సర్దార్ పాపన్న బహుజన నాయకుడు సమస్త ప్రజానీకానికి ఆయన ఆదర్శం అని అన్నారు .ఈ క్రమంలో కార్యక్రమంలో అనపురం వినోద్, బొమ్మెర వెంకన్న, మందపురి ప్రవీణ్, అనపురం కృపాకర్, అనపురం సర్వ, అనపురం యాకన్న, అనపురం సాయి, వెంకటనారాయణ,మురళి, వంశీ ,వెంకన్న అనపురం నాగన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సాక్షి రిపోర్టర్ కిషోర్ పూల మాలవేసి నివాళులు అర్పించిన సీనియర్ జర్నలిస్టులు



ములుగు , ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): జిల్లా గోవిందరావుపేట మండలం కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సాక్షి రిపోర్టర్ కిషోర్ ఈరోజు ఉదయం 8.30 గ గుండె పోటు తో మృతి చెందారు కిషోర్ పార్థవ దేహాన్నికి పూల మాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు పరమర్శించిన వారి లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు

టీ. న్యూస్ రిపోర్టర్

పోలోజు రామూర్తి సాక్షి రిపోర్టర్ షఫీ ౹౭9 రిపోర్టర్ నర్ర రఘువీర్ మన తెలంగాణ రిపోర్టర్ పిట్టల మధుసూదన్ నవ తెలంగాణ రిపోర్టర్ మన తెలంగాణ శ్రీనివాస్ ఏటూరు నాగారం టీవీ5 రిపోర్టర్ వాఆ అఫ్జల్ పాషా సతీష్ ఎండి ఇసాక్ స్వతంత్ర టీవీ ఛానల్ రిపోర్టర్ వెంకన్న నల్లబెల్లి సాంబయ్య ధ్వని రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు

ములుగు జిల్లా రామన్న గూడెం, ఏటూరు నాగారంలో చిట్టెం సమ్మయ్య గారి దశ దిన కార్య క్రమాన్నికి నివాళి అర్పించిన పల్ల బుచ్చయ్య, పోరీక గోవింద్ నాయక్,తెరాస నాయకులు

ఏటూరు నాగారం మండలం రామన్న గూడెం గ్రామానికి చెందిన చిట్టెం సమ్మయ్య గారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారీ చిత్రపట్టానికి నివాళి అర్పించి, భగవంతుడు సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరము సమ్మయ్య కుటుంబ సభ్యులను, కుమారులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

రైతు బంధు జిల్లా అధ్యక్షులు శ్రీ పల్ల బుచ్చయ్య గారు,జిల్లా సీనియర్ నాయకులు శ్రీ పోరీక గోవింద్ నాయక్ గారూ

ఈ కార్యక్రమన్నికి ఎంపిటిసిలు అల్లి సుమలత- శ్రీనివాస్, చంద్ర బాబు గార్లు గ్రామ సర్పంచ్ శ్రీ దొడ్డ కృష్ణ గారుశ్రీ మేడరం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్స్ సాని కొమ్ము అది రెడ్డి, రాం నర్సయ్య గార్లు సీనియర్ నాయకులు శ్రీ తుమ్మ మల్ల రెడ్డి గారు. తెరాస నాయకులు ఏగ్గేటి కోటయ్య,వెంకన్న, అకుల రోశయ్య, అప్పని శ్రీను,కిరణ్, కృష్ణ,సత్యనారాయణ, బిల్లా శ్రీను తదితరులు పాల్గొని నివాళి అర్పించారు



# మంచి చిత్రాలకు ప్రేక్షక ఆదరణ ఎప్పటికీ ఉంటుంది - టీజీ వెంకటేష్



అమరావతి, ఆగష్టు 18: మంచి కథనంతో నిర్మించే చిత్రాలకు ప్రేక్షకు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఈరోజు సంకల్ బాగ్ నందుగున్న టీజీ వెంకటేష్ స్వగృహం నందు నేను మీకు బాగా కావలసిన వాడిని చిత్రం ప్రమోషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ? ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ సమర్పణలో ఆయన కూతురు దివ్య నిర్మిస్తున్న ఈ చిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నానన్నారు. సినిమా టైటిల్ అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందన్నారు. ప్రస్తుతం కుటుంబ కథ చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తుందని అటువంటి చిత్రాలన్నీ నిర్మించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దివ్య దీప్తి, దర్శకుడు గాడే శ్రీధర్, నటులు కిరణ్ అబ్బవరం, సంజన, సోను తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



మహబూబాబాద్, ఆగష్టు 18 (నేటినిజం ప్రతినిధి): బహుజనుల నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గౌడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమానికి తొర్రూరు జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,తహసిల్దార్ రాఘవరెడ్డి,మున్సిపల్ కమిషనర్ గుండె బాబు, తొర్రూరు ఎస్సై గంగ్రాతి సతీష్.టియుడబ్ల్యుజే (ఐ జేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూల శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన జీవితాన్ని ధారబోసిన మహానీయుడని అన్నారు.పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,

వికాస్ స్కూల్ కస్పాండెంట్ తాళ్ల పెల్లి రమేష్ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మణిరాజ్, తూర్పాటి రవి,గౌడ సంఘ నాయకులు రాయి పెల్లి యాకయ్య గౌడ్, దేవరకొండ దేవేందర్ గౌడ్,

మహా అన్నదాన దాతలు గౌడ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ జర్నలిస్టులు నాగపురి అశోక్ గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, కొయ్యాడ సాంబ గౌడ్, పంజాల శ్రీకాంత్ గౌడ్, చీకటి శ్రీనివాస్ గౌడ్, మెరుగు రమేష్ గౌడ్,నిమ్మల రవి గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సుమంత్ గౌడ్ వివిధ గ్రామాల గౌడ కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో ఘనంగా రాజా రామ్మోహన్ రాయ్ 250 వ జయంతి వేడుకలు

**- విద్యార్థుల ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి.పీ.గౌతమ్**

ఖమ్మం, ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా





ఖమ్మం, ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): గ్రంథాలయ సంస్థలో రాజా రామ్మోహన్ రాయ్ 250వ జయంతిని పురస్కరించుకుని జయంతి వేడుకలు సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, అధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రామ్మోహన్ రాయ్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో జిల్లా కలెక్టర్ వి.పీ.గౌతమ్ విద్యార్థుల ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సంస్థ కార్యాలయం నుంచి మయూరి సెంటర్ మీదుగా పాత బస్ స్టాండ్, ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సెక్రటరీ అర్జున్ లు మీడియాతో మాట్లాడారు. అనంతరం చైర్మెన్ ఉమామహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ గౌతమ్ ను శాలువాతో సత్కరించి పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రములో భాస్కర్, నాగన్న, లలితకుమారి, అఖిల్, కనకవల్లి, సుమలత, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# 500 మంది ఉద్యమకారులతో భారీ ర్యాలీతో 23వ రిలే నిరాహార దీక్ష



ములుగు , ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా మల్లంపల్లి మండల సాధన సమితికి మద్దతుగా ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున 500 మంది ఉద్యమకారులతో భారీ ర్యాలీతో 23వ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. మండల ఆకాంక్షను తెలిపే విధంగా మానవహారంగా ఏర్పడి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మండల ఆకాంక్షను తెలియజేశారు.

మల్లంపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు గోల్కొండ రవి మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు ఏదైతే మల్లంపల్లి మండలం హామీ మీద గెలిచి ఆ యొక్క మాటకు కట్టుబడి మల్లంపల్లి మండలం విషయం మీద భాగస్వామమై ప్రజా ఉద్యమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు , అలా కాకుండా మండల సాధన సమితిని విచ్చినం చేయాలని కుట్రలు పన్నితే , ప్రజాగ్రహానికి గురైతారని, చరిత్ర హీనులు మిగిలిపోతారని, సాధన సమితి టెంట్ పీకాలను కుట్రలు పన్నితే , ప్రజల మీ ఇంటి ముందు టెంటులు వేసుకొని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తారని, వారు హెచ్చరించారు, ఇప్పటికైనా ప్రజల ఉద్యమంలో భాగస్వామ్యం కాకుంటే, మీ రాజకీయ పునాదులు కదిలే విధంగా, సాధన సమితి తో కలిసి ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని, వారి హెచ్చరించారు

మహ్మద్ గౌస్ పల్లి సంఘం నాయకులు ఓన్నాల చిన్ని మాట్లాడుతూ మల్లంపల్లి మండల సాధన సమితికి స్వచ్ఛందంగా మద్దతిస్తున్నాము. మా ఊరు నుండి ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మండలం వచ్చేవరకు అందిస్తామని తెలిపారు.

రామచంద్రపురం నాయకులు పాండవుల అశోక్ మాట్లాడుతూ ఖనిజ సంపద పుష్కలంగా మల్లంపల్లి , అభివృద్ధి వరంగా ఎంత వెనుకబడిందని, మా విలేజ్ నుండి మండల కేంద్రంకి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉందని , చుట్టుపక్కల 15 గ్రామాలకు కేంద్రం గా వున్న మల్లంపల్లి మండలం గా చేయడంతో ప్రజలకు పాలనపరమైన అభివృద్ధి సౌకర్యాలు అందుతాయని వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి మల్లంపల్లి వెంటనే మండలం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు

పందికుంట సంఘం నాయకులు బొనగిరి రాములు మాట్లాడుతూ మల్లంపల్లి మండలం వెంటనే ప్రకటించాలని , వారు కోరారు, మల్లంపల్లి సాధన సమితి నిర్వహిస్తున్న ఉద్యమానికి మా ఊరి ప్రజల నుండి పూర్తి మద్దతు ఉంటుందని, భవిష్యత్తు కార్యక్రమంలో మేము కూడా పాల్గొని ఉద్యమంలో వ్యాప్తి చేస్తామని అన్నారు,

మల్లంపల్లి సంఘం నాయకులు అంకం సురేష్ మాట్లాడుతూ 2018 నుంచి సాధన సమితి ఏర్పాటు చేసుకొని మల్లంపల్లి మండల కోసం నిరంతరం పోరాటం చేస్తుంటే , మల్లంపల్లి మండలం హామీ మీద గెలిచిన ప్రజాప్రతినిధులు మండలం విషం మీద మాట దాటిస్తూ , పబ్బం గడుక్కోవడం బాధాకరం ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఉద్యమంలో భాగస్వామం కావాలని, మల్లంపల్లి మండలం గా ప్రకటించాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజా ప్రతినిధులఇళ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఓన్నాల బిక్షపతి, ఓన్నాల, చిన్ని ఉప్పు మొగిలి ,బుజ్జి రాములు ,సాదం సాంబయ్య, పాండవుల అశోక్ ,చెక్క సామి ,బోనగిరి రాముడు ,అంకం సురేష్ ,ప్రభాకర్ నాగుల., పసుల నరసయ్య ,అల్లం రామచంద్రు, ఐలయ్య గౌరె ,నర్సయ్య రాయవేని బిక్షపతి ,ఆగయ్య, బండి బాబు ,గోల్కొండ రవి,ముడుడెడ్ల అశోక్ ,మరియు ఇతర నాయకులు తదితరులుపాల్గొన్నారు

సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, ఎడ్ల అనిల్ రెడ్డి, చందా రాము ,మహమ్మద్ బాబుల్ కుక్కల సంపత్, గాజు అజయ్, అల్లపురాజు,, రాకేష్ శర్మ, నరేష్,

అఖిలపక్ష నాయకులు: ల్యాద శ్యామ్ రావు రామ్ రెడ్డి డాక్టర్ రవి బాబు గోల్కొండ రవి ముత్యాల వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ల్యాద లక్ష్మణ్ రావు ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి రాజేశ్వరరావు గూడెపు రాజిరెడ్డి కరుణాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రతాపరెడ్డి గుండె బోయిన ఐలయ్య బోర్డు శ్రీనివాస్ తాళ్లపల్లి సాంబయ్య మంద చింటూ తదితరులు పాల్గొన్నారు

# పేటెంట్ కార్యాలయాలతో పాటు వినియోగదారులకు సంప్రదాయ విజ్ఞాన డిజిటల్ లైబ్రరీ (టికెడిఎల్) డేటాబేస్ ను విస్తృతం చేయడానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం

న్యూఢిల్లీ, ఆగష్టు 18: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గ సమావేశం “ పేటెంట్ కార్యాలయాలతో పాటు వినియోగదారులకు ట్రెడిషనల్ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ (టికెడిఎల్ ) డేటాబేస్ ను విస్తృతం చేయడానికి” ఆమోదం తెలిపింది. టికెడిఎల్ డేటాబేస్ ను వినియోగదారులకు యాక్సెస్ ఇవ్వడం అనేది భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన, దూరదృష్టితో కూడిన చర్య. విభిన్న రంగాలలో భారతదేశ విలువైన వారసత్వం ఆధారంగా పరిశోధన, అభివృద్ధి తో పాటు సృజనాత్మకతను టికెడిఎల్ ముందుకు తీసుకువెళుతుంది కనుక, ఇది భారతీయ సంప్రదాయ జ్ఞానానికి ఒక నవ ఉదయమే అవుతుంది. నూతన విద్యా విధానం 2020 కింద భారతీయ జ్ఞాన పరంపర ద్వారా ఆలోచన మరియు విజ్ఞాన నాయకత్వాన్ని పెంపొందించడానికి టికెడిఎల్ ఓపెనింగ్ కూడా ఉద్దేశించబడింది.

భారతీయ సంప్రదాయ విజ్ఞానం (టికె) జాతీయ మరియు ప్రపంచ అవసరాలను తీర్చడానికి అపారమైన సామర్థ్యాన్ని అందిస్తుంది, తద్వారా సామాజిక ప్రయోజనాల తో పాటు ఆర్థిక వృద్ధికి దారి తీస్తుంది. ఉదాహరణకు, మన దేశం నుండి వచ్చిన సంప్రదాయ వైద్య విధానాలు, స్వస్థత, అనగా ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, సోవా రిగ్పా తో పాటు యోగా నేటికీ భారతదేశం మరియు విదేశాల నుండి వచ్చిన ప్రజల అవసరాలను తీరుస్తున్నాయి. ఇటీవలి కోవిడ్-19 మహమ్మారి భారతీయ సాంప్రదాయ ఔషధాలను విస్తృతంగా ఉపయోగిస్తోంది, దీని ప్రయోజనాలు రోగనిరోధక శక్తిని పెంచడం నుండి లక్షణాల-ఉపశమనం వరకు యాంటీ వైరల్ కార్యకలాపాల వరకు ఉంటాయి. ఈ ఏడాది ఏప్రిల్లో, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) భారతదేశంలో తన మొట్టమొదటి ఆఫ్-షోర్ గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్స్ (జిసిటిఎమ్) ను స్థాపించింది. ఇవి ప్రపంచం లోని ప్రస్తుత, అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడంలో సాంప్రదాయ జ్ఞానం నిరంతర ఔచిత్యాన్ని ప్రదర్శిస్తాయి.

పేటెంట్ కార్యాలయాలకు మించి డేటాబేస్ ప్రావ్యతను విస్తృతం చేయడానికి, సృజనాత్మకత మరియు వాణిజ్యాన్ని పెంపొందించే దిశగా ప్రస్తుత విధానాలతో సంప్రదాయ పరిజ్ఞానాన్ని సమీకృతం చేయడం తో పాటు సహకరించడం పై దృష్టి పెడుతుంది. టికెడిఎల్ విజ్ఞానం మరియు సాంకేతిక సరిహద్దులను అభివృద్ధి చేయడం కోసం టికె, సమాచారం ముఖ్యమైన మూలాధారంగా పనిచేస్తుంది. టికెడిఎల్ ప్రస్తుత కంటెంట్‌లు భారతీయ సాంప్రదాయ ఔషధాలను విస్తృతంగా స్వీకరించడానికి దోహదపడతాయి, అదే సమయంలో కొత్త తయారీదారులు, ఆవిష్కర్తలు మా విలువైన విజ్ఞాన వారసత్వం ఆధారంగా సంస్థలను లాభదాయకంగా నిర్మించడానికి ప్రోత్సహిస్తాయి.

టికెడిఎల్ వ్యాపారాలు/కంపెనీలు టహెర్బల్ హెల్త్‌కేర్ (ఆయుష్, ఫార్మాస్యూటికల్స్, ఫైటోఫార్మాస్యూటికల్స్ మరియు న్యూట్రాస్యూటికల్స్), వ్యక్తిగత సంరక్షణ మరియు ఇతర ఎఫ్.ఎం.సి.జిఊ, పరిశోధనా సంస్థలు: పబ్లిక్ మరియు ప్రైవేట్; విద్యా సంస్థలు: అధ్యాపకులు, విద్యార్థులు; మరియు ఇతరులు: ఐ.ఎస్.ఎం అభ్యాసకులు, నాలెడ్జ్ హోల్డర్లు, పేటెంట్లు మరియు వారి చట్టపరమైన ప్రతినిధులు మరియు ప్రభుత్వం, అనేక ఇతర వ్యక్తులతో పాటు టికెడిఎల్ డేటాబేస్‌కు యాక్సెస్ చెల్లింపు సబ్‌స్క్రిప్షన్ మోడల్ ద్వారా జాతీయ, అంతర్జాతీయ వినియోగదారులకు దశల వారీగా తెరవబడుతుంది.

భవిష్యత్తులో , ఇతర రంగాల నుండి భారతీయ సాంప్రదాయ జ్ఞానం గురించి మరింత సమాచారం టికెడిఎల్ డేటాబేస్‌కు “ 3 ఖ అంటే సంరక్షణ, రక్షణ మరియు ప్రచారం ” ((ప్రిజర్వేషన్, . ప్రొటెక్షన్ అండ్ ప్రమోషన్)” దృక్కోణాల నుంచి జోడించబడుతుంది “. భారతీయ సంప్రదాయ విజ్ఞానం పై తప్పుడు పేటెంట్ల మంజూరును నిరోధించే దాని ప్రాథమిక ఆదేశాన్ని తీర్చేటప్పుడు, టికెడిఎల్ డేటాబేస్ సృజన శీలురను ఆరోగ్యకరమైన మరియు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన జనాభాకు మెరుగైన, సురక్షితమైన మరియు మరింత సమర్థవంతమైన పరిష్కారాల కోసం ఆవిష్కరణ చేయడానికి ప్రేరేపిస్తుంది. భారతదేశపు గొప్ప వారసత్వం కొత్త సామాజిక-ఆర్థిక అభివృద్ధికి బలమైన పునాదిని ఏర్పరుస్తుంది

టికెడిఎల్ గురించి: సాంప్రదాయ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ (టికెడిఎల్) అనేది 2001 సంవత్సరంలో స్థాపించబడిన భారతీయ సాంప్రదాయ విజ్ఞానం యొక్క పూర్వ కళ (గతంలో తెలిసిన) డేటాబేస్. ఇది కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్) మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్ అండ్ హోమియోపతి (ఐ.ఎస్.ఎండఎచ్, ఇప్పుడు ఆయుష్ మంత్రిత్వ శాఖ) సంయుక్తంగా ఏర్పాటు చేసింది. టికెడిఎల్ ప్రపంచవ్యాప్తంగా ఈ రకమైన మొదటి డేటాబేస్ మరియు ఇతర దేశాలకు ఆదర్శప్రాయమైన మోడల్‌గా పనిచేస్తోంది. టికెడిఎల్ ప్రస్తుతం ఐ.ఎన్.ఎం కి సంబంధించిన ఆయుర్వేదం, యునాని, సిద్ధ, సోవ రిగ్పా మరియు యోగా వంటి సాహిత్యాల నుండి సమాచారాన్ని పొందుపరుస్తుంది. ఈ సమాచారం ఇంగ్లీష్, జర్మన్, ఫ్రెంచ్, జపనీస్ మరియు స్పానిష్ అనే ఐదు అంతర్జాతీయ భాషలలో డిజిటలైజ్డ్ ఫార్మాట్‌లో డాక్యుమెంట్ చేయబడింది. టికెడిఎల్ పేటెంట్‌లను తప్పుగా మంజూరు చేయడాన్ని నివారించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పేటెంట్ కార్యాలయాల్లోని పేటెంట్ ఎగ్జామినర్లు అర్థం చేసుకోగలిగే భాషలు మరియు ఫార్మాట్‌లలో సమాచారాన్ని అందిస్తుంది. ఈ రోజు వరకు, పూర్తి టికెడిఎల్ డేటాబేస్ యాక్సెస్ శోధన మరియు పరీక్ష ప్రయోజనాల కోసం ప్రపంచవ్యాప్తంగా 14 పేటెంట్ కార్యాలయాలకు పరిమితం చేయబడింది. భారతీయ సంప్రదాయ జ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు టికెడిఎల్ తగినంత ప్రభావవంతంగా ఉంటుంది మరియు గ్లోబల్ బెంచ్‌మార్క్ గా పరిగణించబడుతుంది.

# క్రీడలతో మానసిక ప్రశాంతత : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 18: నిత్య వివిధ పని ఒత్తిడికి గురవుతున్న తరుణంలో కొంత సమయం క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యపరంగా ఎంతో దృఢంగా ఉంటామని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జింఖానా గ్రౌండ్స్‌లో పోలీస్, జీహెచ్ఎంసీ, డాక్టర్స్ ఆధ్వర్యంలో వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

క్రీడాకారులను పరిచయం చేసుకొని.. టాస్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 15 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పోటీల్లో



పాల్గొంటున్న వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ చందనాదీప్తి, అడిషనల్ డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీలు రమేశ్, పృథ్వీధర్‌రావు, సుధీర్, పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

# గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372 వ జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 18: (నేటినిజం ప్రతినిధి): గురువారం వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండులో పట్టణ గౌడ కులస్తుల ఆధ్వర్యంలో మరియు కొనయిపల్లిలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో లసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కోరుట్ల బస్టాండ్ లోని వారి విగ్రహానికి కొనాయిపల్లి లో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ×మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార కోసం అట్టడుగు వర్గాల్లో బానిస బతుకుల్లో వెలుగు నింపేందుకు పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారు అని మొఘలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వాతంత్రం కోసం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన యోధులను స్మరించుకుంటూ వారి జయంతి లను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ × అధికారికంగానిర్వహించుకోవాలని ఆదేశాలు ఇవ్వడం చాలా సంతోషకరమని వారన్నారు.తధానంతరం కొనాయిపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ గారు,తిరుమల్ గౌడ్ , పులి రాంబాబు , నాయకులు ప్రతాప రామకృష్ణ కౌన్సిలర్లు రామతీర్థపు కృష్ణవేణి హరీష్ ,సంతోష్ బాబు గడ్డమీది లావణ్య శ్రీనివాస్ ఎక్సైజ్ సీఐ గౌడ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మంకీపాక్స్ టీకాలు 100% ప్రభావవంతమైనవి కావు: డబ్ల్యూహెచ్ఓ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగష్టు 18: మంకీపాక్స్ వ్యాధి నివారణకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యాక్సిన్‌లు 100 శాతం ప్రభావవంతంగా లేవు. ప్రజలు స్వంతంగా ఇన్‌ఫెక్షన్ ప్రమాదాలను తగ్గించుకోవాలి. ఇదే విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) టెక్నికల్ లీడ్ రోసముండ్ లూయిస్ బుధవారం నాటి మీడియా సమావేశంలో వెల్లడించారు. మంకీపాక్స్ వ్యాధి నివారణ అంతా మన చేతుల్లోనే ఉన్నదని, వ్యాక్సిన్లపై ఆధారపడకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ‘దీనికి సంబంధించి మా వద్ద ఖచ్చితమైన సమాచారం లేదు. వ్యాక్సిన్ వెండి బుల్లెట్ కాదనేది ఇది మనకు గుర్తుచేస్తుంది’ అని రోసముండ్ చెప్పారు.

గత వారంలో దాదాపు 7,500 కేసులు నమోదయ్యాయని, గత వారంతో పోలిస్తే ఇది 20 శాతం పెరిగిందని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు. పురుషులతో సెక్స్‌లో పాల్గొనే పురుషుల్లో ఎక్కువ సంఖ్యలో మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయని, మరీ ముఖ్యంగా యూరప్, అమెరికాల నుంచి రికార్డవుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ చీఫ్ చెప్పారు.

ఇప్పటివరకు 92 దేశాల్లో దాదాపు 35 వేల కేసులు నమోదయ్యాయని, దాదాపు 12 మంది చనిపోయారని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. గత వారం 7,500 కేసులు రికార్డయ్యాయి. మంకీపాక్స్ వ్యాప్తి ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని సూచిస్తున్నదని గత నెలలో టెడ్రోస్ ప్రకటించారు. చాలా మంది సాధారణంగా మంకీపాక్స్ నుంచి చికిత్స లేకుండానే కొన్ని వారాల్లోనే కోలుకుంటున్నారు. ఈ వ్యాధి లక్షణాలు మొదట్లో జ్వరం, చలి, లింఫ్ నోడ్స్ వాపు కనిపిస్తాయి. తర్వాత పెద్ద మొత్తంలో దద్దుర్లు వస్తాయి. చిన్న పిల్లలు, గర్భిణీలు, వ్యాధి నిరోధక శక్తి లేని వ్యక్తుల్లో ఈ మంకీ పాక్స్ తీవ్రంగా ఉంటుంది.

# త్వరలోనే షూటింగ్‌లను పునః ప్రారంభిస్తాం : దిల్‌రాజు

హైదరాబాద్, ఆగష్టు 18: గత కొంత కాలంగా టాలీవుడ్‌లో షూటింగ్‌లు ఆగిపోయిన విషయం తెలిసిందే. ఆగస్టు 1 నుండి ఆగిపోయిన షూటింగ్‌లు ఇప్పటివరకు పునః ప్రారంభం కాలేదు. ఎప్పుడు షూటింగ్‌లు పునః ప్రారంభం అవుతాయో క్లారిటీ ఇంకా లేదు. కాగా తాజాగా ఫిలిం ఛాంబర్ సభ్యులు సినీ పరిశ్రమ సమస్యలపై చర్చలు జరిపారు.

చర్చల అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ ‘మల్టీప్లెక్స్ ధరలపై చర్చించినట్లు’ తెలిపాడు. ‘ప్రేక్షకులకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చర్చించామని, సింగిల్ స్క్రీన్ టిక్కెట్స్ ధరలపై శుక్రవారం నిర్ణయం తీసుకుంటామని’ తెలిపాడు. ‘షూటింగ్‌లను కూడా త్వరలోనే మొదలు పెడతామని’ చెప్పాడు. అంతేకాకుండా ‘ఇక నుండి విడుదలయ్యే ప్రతి సినిమా 8 వారాల తర్వాతే ఓటీటీలోకి వస్తుందని’ వెల్లడించాడు. ‘ఇంకా పూర్తి స్థాయిలో చర్చలు జరుపలేదని, మరో రెండు మూడు రోజుల్లో తమ నిర్ణయాన్ని మీడియా ముందు చెబుతామని’ దిల్‌రాజు వెల్లడించాడు.

# ప్రజాదీవెన సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి

నల్గొండ, ఆగష్టు 18 సీఎం కేసీఆర్ హాజరయ్యే ప్రజాదీవెన సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు సభ ద్వారా బీజేపీ నిరంకుశ విధానాలను ఎండగడుదామన్నారు. సీఎం సభ అనగానే ప్రజల్లో ఉత్సాహం తొణికిసలాడుతున్నదన్నారు. సభ ద్వారా కేంద్రాన్ని తూర్పారబడుతామని, కేంద్రం అవలంభిస్తున్న ద్వంద వైఖరిని ప్రజలకు వివరిస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గంతో సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక అనుబంధం ఉందని, ఉద్యమ సమయంలో ఫ్లోరైడ్‌పై పాటలు రాసి.. సమస్యను ప్రపంచానికి సీఎం చాటారన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం ఫ్లోరైడ్‌పై యుద్ధం ప్రకటించి.. రక్కసిని తరిమివేశారన్నారు. రాజగోపాల్‌రెడ్డి అనే నిరోధకుడికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సందర్భం ఏదైనా యావత్ తెలంగాణ సీఎం వెంటే నడుస్తుందన్నారు. మునుగోడు గడ్డ తెలంగాణకు అడ్డా అన్నారు. ఇక్కడ ఎగిరేది గులాబీ జెండామాత్రమేనన్నారు. దోచుకున్న డబ్బులతో రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ దొంగలు తెలంగాణ సమాజాన్ని కలుషితం చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, కుయుక్తులు పన్నినా తెలంగాణలో బీజేపీకి స్థానం లేదన్నారు. మునుగోడులో బీజేపీకి పరాభవం తప్పదని, ఇక్కడి ప్రజలు తమ చైతన్యాన్ని చూపెడుతారన్నారు.

